మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 పేజీలు 8


## నామినేషన్ దాఖలు చేసిన బిఆర్‌యస్ అభ్యర్థి మన్నె



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ లోక్‌సభ నియోజకవర్గం బిఆర్‌యస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గతంలో కూడా నామినేషన్ వేసిన మన్నె గురువారం చివరి రోజు కావడంతో మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే డా॥ లక్ష్మారెడ్డి, మిగతా 2లో







# అయోమయం.. గందరగోళం..



- ఒంటెద్దు పోకడతో దూరం పెంచుకుంటున్న కమలం
- మేనత్తైనా మద్దతు ఇచ్చే ముచ్చటే లేదు... ఎమ్మెల్యే ఫర్ణిక
- బిజెపిలో మీడియా ఇన్‌ఛార్జ్‌లు ఎందరో?
- ఒక్కక్కరుగా ప్రచారానికి దూరమౌతున్న సీనియర్లు
- భారీ చేరికలతో బలం పెంచుకుంటున్న కాంగ్రెస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల ప్రచార వేళ... కమలం పార్టీలో అయోమయం, గందరగోళం నెలకొంది. పార్టీ మహబూబ్‌నగర్ అభ్యర్థి డికె అరుణ దూకుడు, ఒంటెద్దు పోకడ కారణంగా ఆ పార్టీ దూరం పెంచుకుంటుంది. ఇంతకాలం పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న చాలా మంది సీనియర్ నాయకులు కూడా ఒక్కక్కరుగా లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి దూరమౌతున్నారు. ఎంపి టికెట్ కోసం డికె అరుణతో పోటీ పడిన మాజీ ఎంపి ఎపి జితేందర్ రెడ్డి ఏకంగా పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ మాత్రం టికెట్ రాకపోయిన పార్టీ కోసం పని చేస్తున్నారు. అభ్యర్థి డికె అరుణ అక్కమాట కూడా చెప్పకపోవడం వల్ల శాంతికుమార్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఈ జిల్లాలో అనేక మిగతా 2లో

## అయోమయం.. గందరగోళం..

(మొదటి పేజీ తరువాయి)

మంది బిసి నాయకులు శాంతి కుమార్‌కు టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గద్వాల నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో బిసి కాంగ్రెస్ అభ్యర్థి సరితను ఓడించడానికి సొంత మేనల్లుడు సిట్టింగ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గెలుపు కోసం పరోక్షంగా కృషి చేశారు. బిజెపి అభ్యర్థి బలిగెర శివారెడ్డిని నామమాత్రంగా రంగంలోకి దింపి ఈ అభ్యర్థికి డిపాజిట్ రాకుండా చేశారు. జాతీయ ఉపాధ్యాక్షురాలుగా ఉన్నత పదవిలో ఉండి తన సొంత నియోజకవర్గంలో డిపాజిట్ దక్కించుకోని ఆరుణకు వ్యతిరేకంగా బిసి సమాజం పార్లమెంట్ ఎన్నికల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మరొ పక్క మక్తల్ నియోజకవర్గంలో కూడా బిసి అభ్యర్థిని ఓడించేందుకు తన సొంత తమ్ముడైన బిఆర్‌యస్ అభ్యర్థి చిట్టెం రాంమోహన్ రెడ్డి ప్రత్యక్షంగా, పరోక్షంగా పనిచేసినట్లు ఆరోపనలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం డికె అరుణ నిర్వహిస్తున్న ప్రచారంలో సీనియర్ పడాకుల బాల్‌రాజ్, మరికొంత మంది దూరంగా ఉన్నట్లు సమాచారం. ఎవ్వరిని పట్టించుకోకుండా పార్టీ పట్ల లెక్క లేకుండా సొంత మనుషులను పెట్టుకొని ప్రచారం నిర్వహించడం పట్ల పలువురు అసంతృప్తికి గురవౌతున్నారు. ఇంతకాలం జిల్లా మీడియా ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సతీష్‌కుమార్‌ను కాదని డికె అరుణ ఏ కార్యక్రమం ఉన్నా, ప్రెస్‌మీట్ ఉన్నా తన సొంత పిఏలు పరుశరాం, గోపాల్ ద్వారా మీడియాకు సమాచారం ఇస్తుండడం, ఇక్కడ కూడా చాలా మందికి ఆ వ్యక్తులు తెలియక పోవడం సమాచారం అందరికి రాక పోవడం ఇక్కడ ఉన్న మీడియా ఇన్‌ఛార్జ్ ఇబ్బంది పడడం జరిగింది. మనస్తాపానికి గురియైన సతీష్ మీడియా ఇన్‌ఛార్జ్ పదవికి రాజీనామ చేయడంతో కొంతమంది సీనియర్లు కలుగ చేసుకొని సర్ది చెప్పడంతో ఆయన తిరిగి బాధ్యత చేపట్టారు. ఇదిలా ఉండగా తాజాగా గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. నారాయణపేట ఎమ్మెల్యే డా॥ ఫర్నికా రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తన పాత్రపై స్పష్టత ఇచ్చారు. డికె అరుణ మేనత్త అయిన ఆమెకు ఎట్టి పరిస్థితుల్లో నారాయణపేట నుండి మద్దతు ఇచ్చే ముచ్చటే లేదు, బంధుత్వం వేరు రాజకీయం, మా తాత చిట్టెం నర్సిరెడ్డి చెప్పిన విధంగా నమ్మిన పార్టీని బలపరుచాలి. అందుకోసం కష్టపడి పనిచేయాలి. ఇదే సిద్ధాంతాన్ని తాను ఆచరిస్తాను అన్నారు. ఇదిలా ఉండగా బిజెపిలో ఆయోమయం గందరగళం పరిస్థుతుల్లో నెలకొన్న దృష్ట్యా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరందుకున్నాయి. మహబూబ్‌నగర్‌కు చెందిన బిఆర్‌యస్ ఉద్యమ నాయకులు మూన్నూరు రవి తన మిత్రులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా రెడ్డి సామాజిక వర్గంలో ఎంతమంది ఏ పార్టీకి మద్దతు ఇస్తున్నారు అనే విషయం కూడా అంతుపట్టడం లేదు. మొత్తంపైన డికె అరుణ వ్యవహారశైలి కారణంగా బిజెపికి నష్టం జరిగే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిఆర్‌యస్ అభ్యర్థి మన్నె

(మొదటి పేజీ తరువాయి)

ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్ తదితరులతో కలిసి ఆయన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రవి నాయక్‌కు నామినేషన్ పత్రాలు ఇచ్చారు. అనంతరం జిల్లా కేంద్రంలో బిఆర్‌యస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తలే పార్టీకి కొండంత అండగా వుండాలని కోరారు. నేడు, రేపు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించే బిఆర్‌యస్ రోడ్‌షోకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరు కానున్నట్లు మన్నె శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్‌లో జరిగే కార్నర్ మీటింగ్‌కు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి మేఘన్న చేయూత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని గంగపుత్ర కాలనీకి చెందిన బొల్లెద్దుల క్యాతురు లక్ష్మమ్మ నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎంఎల్ఏ మేఘా రెడ్డి గారు నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు లిబీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న ,మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జే ఆశన్న , టైలర్ అంజి, రాజు, మేస్త్రి అంజి,బొలముని ఆంజనేయులు, మరియు గంగపుత్ర కాలనీవాసుల మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.

# ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం

### - నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్లు నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల కోసం 18 గంటలపాటు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కొక్కటి అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రమాణాస్వీకారం చేసిన రోజే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.10లక్షల ఆరోగ్యశ్రీని అమలు చేయ డం జరిగిందన్నారు. నేను మా మేనత్తకు మద్దతు ఇస్తానని చాలా మంది అనుకుంటూ ఉండొచ్చని, నేను కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచానని, 'వేరే పార్టీకి ఎలా మద్దతు ఇస్తానో ఆలోచించాలన్నారు. ఎమ్మెల్సీ కోడ్ వల్ల ఉమ్మడి జిల్లాలో రూ.500 గ్యాస్సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు కాలేదన్నారు. ఆరు గ్యారంటీలు అమలైతే మా పరిస్థితి ఏమిటని ఇతర పార్టీలు ఆలోచిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఇప్పటికే 30వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారని, ఎంపీ ఎన్నికల్లో వంశీచంద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించు కుంటామని తెలిపారు. మహబూబ్నగర్ జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్నగర్, నాగర్కర్నూల్ ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి సీఎంకు బహుమతిగా ఇద్దామని కోరారు. గద్వాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ హామీల అమలుకు రాష్ట్ర ప్రభు త్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. వెనుకబడిన జిల్లా అభివృద్ధిలో రావాలంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతుగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లాలో రెండు ఎంపీలు గెలిస్తే 'కేంద్రం నుంచి మనకు అనేక నిధులు వస్తాయని తెలిపారు. సమావేశంలో నారాయణపేట జెడ్పీచైర్పర్సన్ వనజ, వంశీచంద్ రెడ్డి సతీమణి ఆశ్లేషారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు సీజే బెనహర్ లక్ష్మణ్ యాదవ్, రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### - అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ




**చారకొండ మేజర్ న్యూస్:** అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ గుండె నిర్మల విజేందర్ గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాసింగ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు . గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా ట్రాన్స్కో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు దృష్టి సారించాలని అన్నారు అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. వైస్ ఎంపీపీ నకినమోని బక్కమ్మ, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, పిఎసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, ఎంపీటీసీలు గ్యార లక్ష్మణ్, లక్ష్మణ్ నాయక్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సలేశ్వరం జాతరలో జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసుల సేవలు



**గద్వాల మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా సలేశ్వరం బందోబస్తు డ్యూటీలో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులు దర్శనానికి వచ్చిన భక్తుడికి ఫిట్స్ రాగ అక్కడే ఉన్న జిల్లా పోలీసులు వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించి దర్శనానికి వచ్చిన భక్తుడిని ప్రాణాపాయం నుండ కాపాడి సురక్షితంగా పంపించడం జరిగింది. వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా లోని సళేశ్వరం జాతర సందర్భంగా జోగులాంబ జిల్లా నుండి బందోబస్తు నిమిత్తం విధులలో ఉండగా నిన్న తల నిలాలు సమర్పించే ప్రదేశములో దర్శనానికి వచ్చిన చెంచు పెంట కు చెందిన శివ అక్కడే ఫిట్స్ వచ్చి క్రింద పడిపోగా అక్కడె విధులలో ఉన్న జిల్లా కు చెందిన సాయుడ దళ సిబ్బంది వెంకట్రములు, మరియు రాముడు లు వెంటనే స్పందించి ప్రథమ చికిత్స చేసి ప్రాణాపాయం నుండి కాపాడి కొన్ని నిమిషాల తరువాత భక్తుడు మేలుకున్నక సురక్షితంగా వెళ్ళేటట్లు సేవలు అందించడం జరిగింది. అక్కడే ఉన్న ప్రజలు ఈ మొత్తం సంఘటనను చూసి జిల్లా పోలీస్ సిబ్బంది అందించిన సేవల పై ఆనందం వ్యక్తం చేశారు. సలేశ్వరం జాతర లో ప్రమాదం లో ఉన్న భక్తుడికి సేవలు అందించి సురక్షితంగా పంపిన సంఘటన పై జిల్లా ఎస్పీ రితిరాజ్, సిబ్బందినీ అభినందించారు.

# గ్రామీణ వైద్య సేవకులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

### - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి - ఎమ్మెల్యేని సత్కరించిన ఆర్ఎంపీలు



**మక్తల్,మేజర్ న్యూస్:** ప్రతి గ్రామంలో గ్రామీణ వైద్య సేవకులు ప్రథమ చికిత్స అందించడంలో తమ వంతు పాత్ర పోషిస్తుంటారని, గ్రామీణ వైద్య సేవకులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం అధ్యక్షులు రుమాళ్ల సిద్ధామేశ్వర్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ కేంద్రంలో కిరాణా అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామీణ వైద్య సేవకులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామీణ వైద్య సేవకుల సంఘానికి శాశ్వత భవనం కోసం స్థలం కేటాయించాలని వినతిపత్రం అందించారు. దీంతోపాటు గ్రామీణ వైద్య సేవకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామీణ వైద్య సేవకులకు శాశ్వత భవనంతో పాటు... వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నేతలు గవినోళ్ళ గోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, ఆనంద్ గౌడ్,కావలి తాయప్ప, గ్రామీణ వైద్య సేవకుల సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్ రెడ్డి, తాలూకా కార్యదర్శి కాజా హుస్సేన్, తాలూకా కోశాధికారి ఆనంద్, మండలాధ్యక్షులు చక్రధర్, ఉపాధ్యక్షులు తిరుపతి, ప్రధాన కార్యదర్శి శంకర్, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి కే ఆనంద్, ప్రచార కార్యదర్శి లక్ష్మీపతి, గ్రామీణ వైద్య సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేల చూడాలి

### - జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మే నెల 13న సార్వత్రిక (లోక్ సభ) ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ బి.యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో పురుషులు 1,25,639 మంది, మహిళలు 1,30,978 మంది, ఇతరులు 11 మొత్తం 2,56,628 మంది ఓటర్లు ఉన్నట్లు, అలాగే అలంపూర్ నియోజకవర్గంలో పురుషులు 1,17,997 మంది, మహిళలు 1,21,074 మంది, ఇతరులు 08 మొత్తం 2,39,079 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈనెల 26 నుంచి 30 వరకు (05) రోజులపాటు ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు ఓటర్లకు స్లిప్పులు అందజేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రపంచ మలేరియా దినంను పురస్కరించి జిల్లా అధికారి డాక్టర్. సుధాకర్ లాల్ ఆదేశాల మేరకు గురువారం డాక్టర్ అశోక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా మలేరియా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మరియు సిబ్బందికి అవగాహన మలేరియా పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2030 లోగా మలేరియా రహిత సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డబ్ల్యూహెచ్ఓ పిలుపు మేరకు 2030 నాటికి మన దేశంలో మలేరియా నిర్మూలనకు కృషి చేద్దమని పిలుపునిచ్చారు. ప్రజలు ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, ఇ ఇండ్లలలో చీకటి ప్రదేశాలు లేకుండా చేసి అట్టి చీకటి ప్రదేశాలలో చెత్తా చెదారం లేకుండ్డా ఛూసుకోవలని, ఇ%శీ% ట్టి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చేసుకోవడం, దోమ తెరలు వాడడం, దోమ పుట్ట కుండా – దోమ కుట్ట కుండ చూసుకుండ్డ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారులు అశోక్ ప్రసాద్, సుగుణ బాయి, ఓ. శ్రీనివాసులు, కమల, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రికార్డు పగడ్బందీగా ఉండాలి



**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ జిల్లా అయిజ మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటయ్య అధ్యక్షతన త్రాగునీటి సమస్యపై ఏఈ, అర్షత్ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసకాలంలో ఇంత దృష్టిలో ఉంచుకొని రానున్న రెండు నెలల్లో గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్య ఉండరాదని అన్నారు. అలాగే గ్రామంలో చేతి పంపులు రిపేరు చేయించి, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించి త్రాగు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. రికార్డు బుక్ లో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలపాలని అన్నారు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడమే మన బాధ్యత అని త్రాగునీటి సమస్య తీర్చేందుకు యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని పంచాయతీ సెక్రెటరీ తో అన్నారు. త్రాగునీటి సమస్యలపై పంచాయతీ సెక్రెటరీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ అర్షత్ ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ




**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లక్ష్మీనాగిరెడ్డి జూనియర్ కళాశాలకు చెందిన కార్తీక్ ఎంపీసీ 470కి 456 సెకండ్ ఇయర్ దేవి ఎంపీసీ 1000కి 966 సాధించారని కళాశాల కరస్పాండెంట్ నాగేశ్వర్రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అనేక రంగాలలో ఉన్నత ఉద్యోగాలు సాధించేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోటన్న. అధ్యాపకులు వెంకటస్వామి. రాము. ఆంజనేయులు. బాలమద్దిలేటి .రాజు. వంశీకృష్ణ .నాగమణి. భారతి .కవిత .నిర్మల. రాధా. విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రపంచ మలేరియా దినోత్సవం అవగాహన ర్యాలీ

### - కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి డి.ఎం.హెచ్.ఓ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో గురువారం నాడు ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణం నుండి అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి డి.ఎం.హెచ్.ఓ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఇట్టి ర్యాలీ నినాదాలతో పాత బస్టాండ్ సావర్కర్ చౌరస్తా వరకు చేరుకోవడం జరిగింది. ముందుగా డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ మలేరియా వ్యాధి అనేది ఆడ అనాలసిస్ దోమ వల్ల వ్యాప్తి చెందుతుందని ఈ వ్యాధి నివారించాలంటే ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని దోమలు పుట్టకుండా–కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధి వ్యాప్తి ని నివరించవచ్చని తెలిపారు అదేవిధంగా ప్రతి ఆశ కార్యకర్త తమవంతుగా దోమ వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా , మెదడువాపు ఫైలేరియా మొదలగు వ్యాధులపై ప్రజలలో అవగాహన కలిగించాలని తెలియజేశారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మలేరియా వ్యాధికి నిర్ధారణ పరీక్షలు మరియు చికిత్స ఆసుపత్రిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉప కేంద్రాలలో ఉన్నాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు జ్వర పీడితలను గుర్తించి రక్త నమూనాలను సేకరించాలని కోరారు మలేరియా వ్యాధికి లక్షణాలు ముఖ్యంగా చలితో కూడిన జ్వరం, ఒళ్లంతా నొప్పులు ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కలిగి ఉంటాయని తెలిపారు. అదేవిధంగా మలేరియా వ్యాధి నిర్మూలపై సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమార్ ద్వారా ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ శైలజ డిఐఓ, వైద్యాధికారులు డాక్టర్ బాలాజీ రావు డాక్టర్ నరసింహారావు, డాక్టర్ శృతి డాక్టర్ నవ్య దీప్తి డాక్టర్ శిరీష డాక్టర్ అర్చన ఎంపీహెచ్ఓ లు గోవిందరాజ్ విజయ్ ప్రకాష్ శ్రీధర్ ఎస్.టి.ఎల్, ఎం.పి.హెచ్.ఎస్ సబితరాణి, యాదమ్మ హెల్త్ అసిస్టెంట్లు గోవిందరావు బుగ్గేష్ ఏఎన్ఎంలు శివ శేషమ్మ జయంతి పుష్పలత,పుష్ప రామేశ్వరి సరస్వతి లక్ష్మీ దేవమ్మ తిరుపతమ్మ అనురాధ మరియు వసంత డిఇఓ, ల్యాబ్ టెక్నీషియన్ శివకుమార్, నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సమీర్

### - కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల నాయకులు శ్యాంసుందర్ రెడ్డి




**రాజాపూర్, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజాపూర్ మండల కేంద్రంలో దాదాపు 80 ఎకరాల వెంచర్ ఏర్పాటుచేసిన సమీర్ కు టికెట్ ఇవ్వడం పట్ల రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోక్ సభ అభ్యర్థి మహ్మద్ వలీవుల్లా సమీర్ తొలిసారిగా లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నారు. టోలీచౌకీలో నివసిస్తున్న సమీర్ స్థిరాస్తి వ్యాపారిగా, ప్రమోటర్గా వ్యవహరిస్తు న్నారని, మీడియా రంగంపై ఆసక్తితో ఇండియన్ న్యూస్ నెట్వర్క్ (ఐఎన్ఎన్)ను స్థాపించారన్నారు. అనం తరం ఐఎన్ఎన్ ఛానెల్ను ప్రారంభించారని, ఆరేళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. అనంతరం హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ గా నియమితులయ్యారని శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. కొద్ది నెలల క్రితం హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా సమీర్ బాధ్యతలు చేపట్టారని ప్రస్తుతం హైదరాబాద్ పార్లమెంటు నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉండడం హర్షించదగ్గ విషయమని.. ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచాలి

### - సిఐటియు జిల్లా అధ్యక్షుడు భూషమోని ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచడంతోపాటు రోజుకు ఆరు వందల రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు భూషముని ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామంలో గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల పని ప్రదేశం వద్దకు వెళ్లి సమావేశం నిర్వహించి, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఎంపిక చేయడం జరిగింది, ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి, అంజనేయులు తో పాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతు వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా వామపక్షాల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ, ఈజిఎస్ పథకం 19 సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు, గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలకు వేసవికాలంలో ఉపాధి కూలి కల్పించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల నుండి ఈ పథకాన్ని ఎప్పుడు తీసివేద్దామా అనే ఆలోచనలో ఉందని, దానికి అనుగుణంగా ప్రతి సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తూ వస్తుందని ఆరోపించారు, కూలీలకు పని ప్రదేశంలో సరైన వసతులు కల్పించడం లేదని, అనేక చోట్ల ప్రమాదాలకు గురవుతున్న నష్టపరిహారం, ఇన్సూరెన్స్ కల్పించడం లేదన్నారు, ప్రతి సంవత్సరం రెండు వందల రోజులకు పది దినాలు పెంచాలని, రోజుకు ఆరు వందల కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు, ప్రమాదవశాత్తు చనిపోతే ఐదు లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వినోద్, ఉపాధ్యక్షులు సిద్దయ్య, అన్రే మల్లమ్మ, ప్రధాన కార్యదర్శిగా శివలింగం, సహాయ కార్యదర్శి బందిగమ్మ, కమిటీ సభ్యులు దేవమ్మ, జుబేదా, జంగయ్య, ఎల్లయ్య,, కృష్ణ సీనయ్య ,ఈశ్వరయ్య, చిన్నమ్మ, ఈశ్వరమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా ను దళిత జర్నలిస్టుల ఫోరమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాషాపోగు జాన్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంత్రి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం సంఘం ఆదేశాల మేరకు దళిత జర్నలిస్టుల ఫోరమ్ గౌరవ అధ్యక్షులుగా మంత్రిని ఉండాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించి గౌరవ అధ్యక్షులుగా ఉండేందుకు అంగీకారం తెలిపారు. అనంతరం దళిత జర్నలిస్టుల ఫోరమ్ కమిటిని మరింత బలోపేతం చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.దళిత జర్నలిస్టుల హక్కులకోసం, సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగత్ ప్రకాశ్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కొంగళ్ళ కృష్ణయ్య జర్నలిస్టులు మహేష్ రాథోడ్, రాజు, మేఘరాజు నాయక్, మధు, మిల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరంలో అన్నదానానికి దాతల విరాళం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానాన్ని గురువారం ఉప్పునుంతల మండలం పెనిమిళ్ల గ్రామ వాస్తవ్యులు రేజింతల అనంతమ్మ. భర్త కీర్తిశేషులు జంగయ్య జ్ఞాపకార్థకంగా వారి పెద్ద కుమారుడు, కోడలు సత్యనారాయణ ధర్మపత్ని పుష్పలత చిన్న కుమారుడు, కోడలు వెంకటేశ్వర్లు ధర్మపత్ని అరుణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి చూసి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమాన్ని సందర్శించి తన వంతు సహాయంగా నిత్య అన్నదానానికి 25116/-రూపాయలవిరాళం ఉమామహేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కందూరి సుధాకర్‌కి అందజేశారు. విరాళం అందించిన దాతలకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి శాలువా కప్పి సన్మానించారు. ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




**వంగూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీని నిర్వహించారు. మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి అవగాహన కల్పించడంతోపాటు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల వలన మలేరియా వస్తుందని ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శృతి సి హెచ్ ఓ సుధాకర్ సూపర్వైజర్లు ప్రమోద్ కుమార్ పద్మ రోజమ్మ స్టాఫ్ నర్స్ శైలజ ఫార్మసిస్టు రాజశేఖర్ ల్యాబ్ టెక్నీషియన్ శశికుమార్ ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పట్టణం లోని సుభాష్‌నగర్‌లో గల అంగన్వాడి సెంటర్‌లో గురువారం ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో గ్రాడ్యు యేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలు నిండిన బాలబాలికలకు అభివృద్ధి పుస్తకం గురించి వివరించి తల్లిదండ్రులకు అందజేయడం జరిగిందని పద్మావతి తెలిపారు, బడి ఈడు పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు, విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్కరు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు, కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అలివేలు, భాగ్యమ్మ, విద్యావతి తదితరులు ఉన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



**వడ్డేపల్లి రాజోలి మేజర్ న్యూస్:** ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భగా రాజోలి మండల కేంద్రము లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు ర్యాలీ ని ప్రారంభించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది , ఆశాలు నినాదాలు చేస్తూ ర్యాలి నీ కొనసాగించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచనలు మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు అందరూ కలసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. మండలములోని అన్నీ గ్రామాలలో మురికి కాల్వలో, అలాగే గుంతలలో మురికి నీరు నిల్వలేకుండ ప్రతి శుక్రవారము డ్రై డే ప్రోగ్రామ్ నిర్వహించాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్, హెచ్ఈఓ రామకృష్ణ, లెప్రోసి నోడల్ పర్సన్ రంజిత్ కుమార్, స్టాఫ్ నర్స్ జమున, ఏఎన్ఎమ్ మద్దమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

# గులాబి దండు కదిలి రావాలి...



- నేడు గులాబీ అధినేత కేసీఆర్‌కు పాలమూరుకి ఘన స్వాగతం
- రేవంత్ బాధితులందరూ వేల సంఖ్యలో హాజరై మీ గోస చెప్పుకోవాలి
- నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా చీఫ్ ఎస్.రాజేందర్ రెడ్డి

**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితి తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపి మన్నే శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లాలో చేపట్టనున్న గులాబీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బస్సు యాత్రకు నారాయణపేట జిల్లా నుంచి గులాబీ దండు పెద్ద ఎత్తున తరలి రావాలని నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ చీఫ్, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రోజు మధ్యాహ్నం జడ్చర్ల పట్టణానికి అక్కడి నుంచి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి కేసిఆర్ బస్సు యాత్ర చేరుకుంటుందని తెలిపారు. నారాయణ పేట జిల్లా లోని 13 మండలాల నుంచి గులాబి పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ అభిమానులు మధ్యాహ్నం 3.30 గంటల వరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి చేతిలో మోసపోయిన కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం అందని మహిళలు, మహాలక్ష్మి పథకంలో నెలకు 2500లు అందుకొని మహిళలు, రైతుబంధు డబ్బులు అందుకోని రైతన్నలు, ఇందిరమ్మ ఇండ్లు అందుకోని తెలంగాణ బిడ్డలు, 2 లక్షల రుణ మాఫీ అందుకోని రైతన్నలు, 2 లక్షల ఉద్యోగాలు అందుకోని యువకులు, 4 వేల పెన్షన్ అందుకోని ఆసరా పెన్షన్ దారులు, 200 యూనిట్ల ఉచిత కరెంటు అందుకోని వారు, 500లకే సిలిండర్ అందుకోని వారు సైతం హాజరై కెసిఆర్ వద్ద తమ గోస వెలిబుచ్చుకోవాలని ఆయన కోరారు

## చేపల పెంపకం గురించి విద్యార్థుల ఫీల్డ్ విజిట్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ వారి ఆధ్వర్యములో బిఎస్సి లైఫ్ సైన్స్ తృతీయ , ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులను సంఘాల చెరవులో ఉన్న చేపల పెంపకం గురించి ఫీల్డ్ విజిట్ కు వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ చెరువులో లభించే వివిధ రకాల చేపల పెంపకం, చేపల రకాలు, వాటికి అందించే ఆహారం, చేపలు పట్టే వలలు, పడవలు, చెరువు యొక్క నిర్వహణ, చెరువు యొక్క భౌతిక రసాయనిక అంశాలు, చెరువు నీటిలో లభించే వృక్ష జంతు ప్లవకాలు, స్థానికంగా లభించే చేపల రకాలైన కట్ల చేప, రోహూ చేప, పిల్ల చేపలు, బంగారు తెగలు, కొర్రమీను, మొదలైన వాటిని ఏవిధంగా గుర్తించాలో వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా జువాలజి డిపార్ట్ మెంట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి జువాలజీ విభాగ అధిపతి డాక్టర్ వెంకటేశ్వరమ్మ, జువాలజి విభాగ అధ్యాపకులు డాక్టర్ హరినాథ్, ఎల్లస్వామి, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ కుమారస్వామి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులను కలిసిన డీలర్లు





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లాలోని మండల డీలర్ల ప్రెసిడెంట్లు గురువారం స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ సివిల్ సప్లై పవన్ ను హైదరాబాద్ లో కలిశారు అలాగే స్టేట్ ప్రెసిడెంట్ నాయకోటి రాజులను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు అనంతరం జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న 12 మండలాలలో ఉన్న డీలర్ల సమస్యలను వెంటనే తీర్చాలని ముఖ్యంగా మార్జిన్ అమౌంటు విషయం కమిషన్ ను డైరెక్టర్ గా కమిషనర్ కార్యాలయం నుండి బ్యాంక్ లో వేయాలని జిల్లాలోని వివిధ మండలాల డీలర్ల ప్రెసిడెంట్లు ఒత్తిడి తెచ్చారు, ఈ విషయమై వారు తెలంగాణ జిల్లాలో మిగతా జిల్లాల మండలాల డీలర్లకు ఏ విధంగా మార్జిన్ మనీ వేస్తారో అదేవిధంగా మీ జిల్లాలో కూడా ఆ యొక్క ప్రాసెసింగ్ కూడా చేస్తాం అని మాకు నాయ కోటి రాజు తెలిపారు మరి అంతేగాకుండా గోదాముల దగ్గర వేబ్రిడ్జి లను ఏర్పాటు చేయిస్తామని కూడా ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళి వేబ్రిడ్జి ఏర్పాటు చేస్తామని కూడా హామీ ఇప్పించినాడు మరి అంతే కాకుండా మార్జిన్ అమౌంట్ అతి తొందరగా ఏ నెల కు ఆ నెల వొచ్చేటట్టు చేస్తామని కూడా మాకు హామీ ఇచ్చారు అని అన్నారు. డీలర్లు మత్యంగా ఉంటేనే మన యొక్క హక్కులను కాపాడుకోవచ్చని మాకు డీలర్ల ప్రెసిడెంట్లకు కొన్ని సూచనలను కూడా తెలియజేసినారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

### - డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత డీఎంహెచ్ఓ కార్యాలయం నుండి జోగులంబ గద్వాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శశికళ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పలు నినాదాలతో పాత బస్టాండ్ వరకు కొనసాగించారు. డి యంహెచ్ఓ మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు అందరూ కూడా కృషి చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వలు ఉండకుండా ప్రతి శుక్రవారం ప్రతి ఒక్కరూ డ్రైడే ప్రోగ్రామ్ నిర్వహించాలని ఆశా కార్యకర్తలకు సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఎన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, డాక్టర్ జి రాజు, సిహెచ్ఓ రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, సీసీ వెంకటేష్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్యాంసుందర్, మ మక్సూద్, గద్వాల అర్బన్ సెంటర్స్ లక్ష్మీ ,పార్వతమ్మ హనుమంతు, నర్సింలు, అబ్రహం, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంటర్‌లో విశ్వభారతి పూర్వ విద్యార్థుల ప్రతిభ

**గద్వాలప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ ఫలితాలలో గద్వాల పట్టణంలో ని విశ్వభారతి పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని స్కూల్ కరస్పాండెంట్ త్యాగరాజు తెలిపారు. ఎంపీసీ గ్రూప్ లో 470 మార్కులకు గాను సుమారు 15 మంది విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించగా బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను 4 విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధించారని తెలిపారు, ఎంపీసీ గ్రూప్ లో ప్రశాంత్ అనే విద్యార్థి 465 మార్కులు, బై పిసి గ్రూప్‌లో వెంకటేష్ అనే విద్యార్థి 436 మార్కులు సాధించారని తెలిపారు, భవిష్యత్తులో కూడా తమ విద్యార్థులు మంచి ఉన్నత స్థానంలో కొనసాగాలని విద్యార్థుల కు అభినందనలు తెలిపారు

## పార్లమెంట్ బరిలో నడిమింటి శ్రీనివాస్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** నేషనల్ దోబీ రిజర్వేషన్ సంగ్ జాతీయ కన్వీనర్, జడ్చర్ల వాసి నడిమింటి శ్రీనివాస్ మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి స్థానానికి నామినేషన్ వేశారు. గురువారం ఆయన కలెక్టర్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తానని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాట మారుస్తున్నాయని, అదేవిధంగా పార్లమెంటు స్థానాన్ని బీసీలకు కేటాయించాలని ఎన్ని ఉద్యమాలు చేసినా రాజకీయ పార్టీలు వారి స్వలాభం కోసం అగ్రకులాలకు పెద్ద పీట వేశారని, అందుకు వాటికి నిరసనగా నామినేషన్ వేసినట్లు తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరచి నటువంటి హక్కులను బీసీలకు పంచాలని, అసెంబ్లీ పార్లమెంటులో బీసీల వాటా బీసీలకు ఇవ్వాలని, అనేక కోణాల్లో ఆలోచన చేసి ఒక ఓటు ఎంతో విలువైందని వారికి తెలియజేసే కార్యక్రమం చేస్తున్నట్టు తెలిపారు. రజక, నాయి బ్రాహ్మణ, మైనారిటీ నాయకులతో కలిసి నామినేషన్ సమర్పించడం జరిగిందని,ప్రభుత్వాలు బీసీల పట్ల రజకుల పట్ల వారు అవలంబిస్తున్న విధానాన్ని మార్చుకోవాలని ఈ ప్రభుత్వాన్ని ఓటు ద్వారా హెచ్చరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వక్, కోటగాడి కృష్ణయ్య, నాగన్న, రాజు, సతీష్, నర్సింహులు, బాగయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**వెల్దండ :** మండల పరిధిలోని పలుగు తండాలో గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి. సతీ మణి డాక్టర్ రాజ బన్సీ దేవి మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ తో కలిసి ఇంటింటి ప్రచార నిర్వహిం చారు.హస్తం గుర్తు పై ఓటు వేసి మల్లు రవి ని గెలిపించాలని డాక్టర్ రాజా బన్సీ దేవి ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె అన్నారు.ప్రచారంలో కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత రెడ్డి కాంగ్రెస్ నాయకులు గోరటి శ్రీనివాస్ శేఖర్ ఎర్ర శీను ముది రాజ్ భక్య నాయక్ పుల్ల య్య ముదిగొండ రమేష్ గోపాల్ నాయక్ పంతు నాయక్ రవి నాయక్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఫాం అందజేసిన కాంగ్రెస్ నేతలు



**గద్వాల మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అభ్యర్థిత్వ బిఫాం పత్రాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రవి గుగులోత్‌కు నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, గద్వాల, మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాల జడ్పీ చైర్మన్లు సరిత,స్వర్ణ సుధాకర్ రెడ్డి, వనజమ్మలతో కలిసి గురువారం వంశీచంద్ రెడ్డి సతీమణి చల్లా అశ్లేషా రెడ్డి అందజేశారు.

# దొడ్డి దారిలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### - మతతత్వ రాజకీయాలు చేస్తున్న బిజెపి - కాంగ్రెస్‌ను బిజెపిని నమ్మే స్థితిలో ప్రజలు లేరు
### - 8 నుండి 12 స్థానాలు బీఆర్ఎస్‌కు రావడం ఖాయం - మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలిచ్చి దొడ్డి దారిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విమర్శించారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతతత్వ రాజకీయాలు చేస్తూ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు, కాంగ్రెస్‌ను, బిజెపిని నమ్మేస్థితిలో ప్రజలు లేరని జోస్యం చెప్పారు, పార్లమెంట్ ఎన్నికల్లో 8 నుండి 12 స్థానాలు బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలమయ్యారన్నారు, గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కరువు కాటకాలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, నేటికీ భారతదేశంలో 52 శాతం ప్రజలు దారిద్ర రేఖకు దిగువన ఉన్నారని చెప్పారు, ఈనెల 27న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షో ఉంటుందని కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు ,ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు, పార్టీకి ద్రోహం చేసే వాళ్ళు ఘోరంగా ఓటమిపాలవుతారని దుయ్యబట్టారు, అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 5వందల బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని ఎద్దేవ చేశారు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని మండిపడ్డారు, కాంగ్రెస్ పాలలో రైతులకు మళ్ళీ కష్టాలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు, 15 లక్షలు ఎకరాలకు పంట నష్టపరిహారం ఎకరాకు 25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు, రాష్ట్ర రాజకీయాలు, జాతీయ రాజకీయాలలో ప్రశ్నించే గొంతుక ఉంటుందని పేర్కొన్నారు, ఈ సమావేశంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం, మార్కెట్ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, ఎంపిటిసి వెంకటయ్య, నాయకులు నూనె శ్రీనివాస్, ఈశ్వరయ్య, భాస్కర్ రావు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి నారాయణరెడ్డి అందించిన సేవలు ప్రశంసనీయం - ఎమ్మెల్యే పర్ణికరెడ్డి



**కోయిలకొండ మెజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీకి నారాయణరెడ్డి అందించిన సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. కోయిలకొండ మండలంలో గురువారం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రిటైర్డ్ టీచర్ నారాయణరెడ్డి దినకర్మ లో పాల్గొన్నారు. నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించడం జరిగిందని ఎమ్మెల్యే ప ర్ణిక రెడ్డి అన్నారు. నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను పార్టీ ఎప్పటికీ మర్చిపోదు అన్నారు. అక్కడి నుంచి నల్లవల్లి గ్రామానికి చేరుకొని ఇటీవల పిడుగుపాటుకు గురై మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి రవీందర్, జిల్లా గిరిజన ఆదివాసి ఉపాధ్యక్షులు ఎం రాము నాయక్, పేట నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ ఎం రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో ప్రధాని నరేంద్ర మోడీ చెలగాటం ఆడడం సరికాదు

### - ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ ఉద్యోగాల భర్తీ పైన ఎందుకు లేదు - యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లయ్య



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నిరుద్యోగుల జీవితాలతో ప్రధాని నరేంద్ర మోడీ చలగాటం ఆడడం సరికాదని ఎన్నికలపై ఉన్న శ్రద్ధ నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడంలో లేదని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లయ్య రాష్ట్ర నాయకులు జర్నలిస్టు వెంకటేశ్వర్లు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగ యువకులకు హామీ ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. 10 సంవత్సరాలు కావస్తున్న నేతికి ఇచ్చిన హామీని అమలు చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడడం సరైన పద్ధతి కాదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కులం పేరుతో చిచ్చు పెట్టడం తప్ప బిజెపి ప్రభుత్వం నిరుద్యోగుల గురించి పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ కాలం సాగదీస్తూ ఉన్నారు. అని వారు గుర్తు చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వానికి.ఎన్నికల పైన ఉన్నంత శ్రద్ధ ఉద్యోగాల పైన ఉపాధి పైన ఆరోగ్యం పైన ఎందుకు లేదని వారు ఈ సందర్భంగా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటీకరణ చేస్తూ ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టే ప్రయత్నంలో నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారు తప్ప ఉద్యోగాలు కల్పించే దాంట్లో పూర్తిగా వైఫల్యం చెందారని వారన్నారు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాల జాడ ఎక్కడ పోయిందని వారు ఎదవ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ క్యాలెండర్ ని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లయ్య. డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శివవర్మ డివిజన్ అధ్యక్షులు కిరణ్ ప్రధాన కార్యదర్శి సునీల్ శివరాం, శివశంకర్, అరుణ్, నాయకులు శివ, కిరణ్ సాయి అజయ్ శీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం ఊరురా దండోరా మోగిద్దాం

### - డిసిసి వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే దేశంలో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపు కోసం ఊరూరా దండోరా మోగిద్దామని డిసిసి ఉపాధ్యక్షులు అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగం భయానక పరిస్థితుల్లో ఉందని ,భారత రాజ్యాంగం రద్దు చేస్తే ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీల బ్రతుకులు పూర్తిగా గందరగోళం అవుతాయని ,అనాగరిక పరిస్థితి ఏర్పడుతుందని అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు అన్నారు. ప్రధాని మోదీ 400 సీట్లు మాకు ఇస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటూ బహిరంగంగా పిలుపునిస్తున్నారు. కావున భారత రాజ్యాంగ రక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా దేశవ్యాప్తంగా ఏకం కావలసిన అవసరం ఉన్నదిఅన్నారు. ఈ పరిస్థితుల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో దండోరా వేసి డాక్టర్ మందు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన భాధ్యత మన అందరి పై బాధ్యత ఉందని ఆయన అన్నారు.

## చెక్ పోస్ట్‌ల వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట జిల్లా పరిధిలోని అన్ని చెక్ పోస్ట్‌లలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున చెక్పోస్ట్ ల దగ్గర ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎవరైనా యాభై వేల రూపాయల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్లరాదని ఒకవేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన రసీదు లేక తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి అక్రమ డబ్బు, మద్యం, బంగారం, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని అలా చేస్తే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని ఎస్పీ కోరారు.

## ఈత సరదా.. విషాదం కాకూడదు
## - జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు, యువకులు, ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఈ క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరు ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా.. విషాదం కాకూడదని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి సూచించారు. ఈత రాని వారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు, చెరువుల వద్దకు, కాలువల వద్దకు, కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న కో ఆప్షన్ మెంబర్ హైదర్ అలీ
### - పార్టీ కండువా కప్పిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీకో ఆప్షన్ మెంబర్ ఎల్కూర్ హైదర్ ఆలీ శేషంపల్లి నర్సింహులు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్‌కేశవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పబడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, బిఆర్ఎస్ పార్టీలో ఉండి ప్రజలకు సేవలు చేసుకోలేక పోయానని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే దిశగా కృషి చేస్తానని హైదర్ ఆలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, జమ్మిచేడు సురేష్, తిమోతి,గోపాల్ వర్మ, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, కృష్ణయ్య గౌడ్,స్వామి నాయుడు, రాము యాదవ్,సుభాస్,గోపాల్, లక్ష్మన్న తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శంకంగా నిర్వహించాలి

### - నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు
### - ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, సౌరబ్, సాధారణ పరిశీలకులు, రుచేష్ జైవన్షి, పోలీస్ అబ్జర్వర్, అమోగ్ జీవన్ గోయింగ్కర్





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నోడల్ అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలి, పార్లమెంటు ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లాకు నియమించబడిన ఎన్నికల పరిశీలకులు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు, పోలీస్ అబ్జర్వర్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లతో, వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ , గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్, వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, నాగర్ కర్నూలు జిల్లా అదన కలెక్టర్లు కుమార్ దీపక్ సీతారామారావు, వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, నగేష్, గద్వాల అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల అబ్జర్వర్స్ మాట్లాడుతూ.. ఎన్నికలను స్వేచ్ఛగా పారదర్శకంగా శాంతియుతంగా నిర్వహించేందుకు అధికారులందరూ సమాయత్తం కావాలని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చును జాగ్రత్తగా అంచనా వేయాలని, వారి ప్రతి కదలికలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ నిరంతరం నిఘా ఉంచాలని, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సూపర్విజన్ చేయాలని, మానిటరింగ్ టీమ్స్ అభ్యర్థుల ప్రతి కదలికలను ప్రతి ఖర్చును క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ యొక్క క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ గురించి మూడు దినపత్రికల్లో మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో మూడు విడతలుగా పబ్లిసిటీ చేయించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎస్ ఎస్ టి, వి ఎస్‌టి,ఎఫ్ ఎస్‌టి, అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద చూపించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మూడు జిల్లాల అధికారులతో మొదటి సమావేశం ఏర్పాటు చేసినట్లు, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో ఏడు శాసనసభ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, సహాయ ఖర్చుల పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలు, ఎం.సి.ఎం.సి., కంట్రోల్ రూమ్, ఖర్చుల పర్యవేక్షణ కమిటీలు, నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. నాగర్ కర్నూల్, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సాధారణ, ఎన్నికల, పరిశీలకులు ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారని, జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి. వి. ప్యాట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని, 85 సంవత్సరాల వయసు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్ పంచడంతోపాటు ఓటర్ గైడ్ ను కూడా అందించాలన్నారు. గ్రామాల్లో , మున్సిపాలిటీలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్పులు పంపిణీలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఓటర్ కు అందేలా బాధ్యతగా పని చేయాలని ఆయన సూచించారు. పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు గ్రామాల్లో, మున్సిపాలిటీలలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకునేందుకు సన్నద్ధం కావాలని ఆయన తెలిపారు. మే 13న జరగనున్న పోలింగ్ రోజున జిల్లాలోని అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మ్యాన్‌పవర్ నిర్వహణలో భాగంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, రాండమైజేషన్, ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించాలని, శిక్షణ నిర్వహణలో భాగంగా ఎన్నికల కార్యకలాపాలలో పాల్గొనే అధికారుల సామర్థ్యం పెంపుదల, శిక్షణ, వేదికల ఏర్పాట్లు, సామాగ్రి పంపిణీ, రాజకీయ పార్టీల అభ్యర్థులు ఏజెంట్లకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నియమించబడిన ప్రత్యేక బృందాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంపొందించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ నియోజకవర్గ నోడల్ అధికారులు తహసీల్దార్లు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మలేరియాను తరిమికొడదాం - డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్




**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మలేరియా నివారణ దినోత్సవము సందర్భముగా అవగహన ర్యాలినీ జిల్లా పరిషత్ ఆఫీస్ ప్రాంగణంలో డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ అధికారి డా రవి కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా. రవి కుమార్ మట్లాడుతూ మలేరియా నివారణకు ప్రతి ఒక్కరికి అవగహన కలిగి ఉండాలన్నారు. మలేరియా జ్వరము: ఇది "ప్లాస్మోడియం" అనువరాన్నజీవి మనుషుల రక్తములోకి ప్రవేశించడం వల్ల వస్తుంది. ఈ జ్వరము అనాఫిలిస్ దోమకాటు ద్వారా ఒకరి నుండి ఒకరికి సంక్రమిస్తుంది. మలేరియా జ్వరము ప్రధానముగా జూన్ మాసం నుండి నవంబర్ మధ్యకాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. మలేరియా జ్వర లక్షణాలు: చలి, వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరము. రోజు విడిచి రోజు వచ్చే జ్వరము, తలనొప్పి, ఒంటి నొమ్ములు, వాంతి వచ్చునట్లుండుట (వికారము), అలసట, నీరసం మరియు రక్తహీనత. మలేరియా నిర్ధారణ పరీక్షలు: ఎలాంటి జరమైన మలేరియాకావచ్చు. జ్వర పీడితులు మీ ఆరోగ్యకేంద్రమునకువెళ్ళి వ్యాధి నిర్ధారణకు రక్తపరీక్ష చేయించుకోవాలి. ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రములోను, ప్రభుత్వఆసుపత్రి లోనుమలేరియా నిర్ధారణ పరీక్షలుఉచితంగా నిర్వహిస్తారు. తక్షణమే ఫలితాన్నిచ్చు %ఘజూఅస ణఖుస్త్రఅశీర్అషి ఎవర్ (=ఋ%) అన్ని %ూఎజ% లలోను ఆసుపత్రులలోను అందుబాటులో ఉన్నది. దోమల నియంత్రణ చర్యలు మలేరియా జ్వరము "అనాఫిలిస్ జాతికి చెందిన దోచుల వల్ల ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుంది. 'అనాఫిలిస్ దోమలు మంచినీరు నిలువలు అనగా వర్షపు నీటి గుంటలు, మూతలు లేని నీటి ట్యాంకులు, సంపులు, ఓవర్హెడ్ ట్యాంకులు మరియు వ్యవసాయ ప్రాజెక్టుల ప్రాంతములో ప్రవాహ ఉధృతి తగ్గిన తరువాత ఏర్పడిన నీటి గుంటలు, వంటి పొలంలో ఏర్పడిన నీటి గుంటలు మొదలగు వాటిలో బాగా పెరుగుతాయి. మానవ ఆవాసాలకు దగ్గరలో వ్యర్థవు నీటి నిలువలు లేకుండా జాగ్రత్త వడాలి. తొలగించుటకు వీలుకాని నీటి నిలువలపై వారమునకొకసారి ' టెమిఫాస్' లాంటి క్రిమిసంహారకాలను పిచికారి చేయాలి. వాడి నిరువయోగమైన ఇంజిన్ ఆయిల్ను కూడా ఈ నీటి నిలువలలో చల్లడం వల్ల దోమ లార్వా పెరిగే అవకాశము తగ్గుతుంది. దోమకాటు నుండి వ్యక్తి గత రక్షణ చర్యలు దోమకాటుకు గురి కాకుండా దోమ తెరలలో నిద్రించాలి. ఇంటి ద్వారాలకు, కిటికీలకు మెష్లను బిగించుకోవాలి. పిల్లలకు పూర్తిగా శరీరమును కప్పి ఉంచే దుస్తులను వేయాలి, సాయంత్రవు వేళలలో 6 గం?ల నుండి 7 గం?ల మధ్య ఇంటి ద్వారాలు, కిటికీలు మూసి ఉంచాలి, దీని వల్ల ఇంటిలోనికి దోమల ప్రవేశమును కొంత మేరకు నియంత్రించవచ్చును. రాత్రి పూట ఇంటిలో ఆరబెట్టిన వేపాకు మరియు తులసి ఆకులతో పొగబెట్టుకోవాలి, అందువలన దోమలు పారిపోతాయి. ఇంటిలో, ఇంటి వరిసరాలలో మూతలు లేని ఎలాంటి నీటి నిలువలు లేకుండా చూడాలి, ఓవర్హెడ్ ట్యాంకులపై, సంపులపై తప్పక పూతలు ఉంచునట్లు జాగ్రత్త వడాలి. సెప్టిక్ ట్యాంకు గాలి గొట్టాలకు జాలీలు అమర్చుకోవాలి, పాత టైర్లు, తాగేసిన కొబ్బరి బోండాలు, వాడకంలో లేని రోళ్ళు, డిస్పోజబుల్ టీ కప్పులు, గ్లాసులు మొదలగు వాటిని ఆరుబయట ఉంచరాదు, అందులో నీరు చేరి దోమల పెరుగుదలకు దోహదవడుతాయి. మలేరియా వ్యాధి సోకినప్పుడు, దోమలను చంపుటకు ప్రజారోగ్య శాఖ నిర్వహించుమందుల పిచికారి కార్యక్రమమునకు సహకరించి విధిగా ఇండ్లలో స్ప్రే చేయించుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి నర్సింహ, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్. శ్రీనివాసుల, స్థానిక మెడికల్ ఆఫీసర్ నారాయణస్వామి, పర్యవేక్షణా అధికారి కేశవులు వైద్య సిబ్బంది, అశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం పై అవగాహన ర్యాలీ



**మక్తల్,మేజర్ న్యూస్:** ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని గురువారం మక్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కర్ని పిహెచ్సి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ మలేరియా వ్యాధి నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మలేరియా వ్యాధి దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి వస్తుందని మలేరియా నివారణకు పరిసరాల శుభ్రత పాటించాలని అన్నారు. మంచి నీటిపై మూతలు ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని అన్నారు. వైద్యుడు చెప్పే సూచనలు సలహాలు పాటించి దోమల నివారణకు సహకరించి మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.మల్లిఖార్జున్, డా.హబీబ్, డా.వినోద్ కుమార్, డా.శ్రీలత, డా.సమీనా, డా.నాజీరా, సిబ్బంది శ్రీధర్ కుమార్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలి : డిటిఎఫ్

**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు విద్యారంగ సమస్యలను తమ రాజకీయ మేనిఫెస్టోలో చేర్చాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి శ్రీశైలం డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర గౌడ్ స్వగృహంలో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రస్తుత విద్యారంగ పరిస్థితులను వివరించారు.ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంకు గురించి మాత్రమే లోచిస్తున్నాయని, రాష్ట్రంలో విద్యారంగ, ఉపాధ్యాయ వృత్తి,పాఠశాల స్థాయి అనేక సమస్యలను ఏ పార్టీ ప్రస్తావించడం లేదన్నారు. బడ్జెట్లో విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని,సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు శ్రీశైలం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులపై పన్నుల భారం తగ్గించాలి : టీఎస్ యుటిఎఫ్

**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఉపాధ్యాయులను బలి చేయడం సరి కాదని, టెట్‌కు సంభంధించిన అన్ని రకాల అనుమానాలను నివృత్తి చేయాలని, తద్వారా ఎన్నో రోజులుగా ఉపాధ్యాయులు, నిరుద్యోగులు ఎదురుచూస్తున్న పదోన్నతులు, బదిలీలు, నియామకాలు జరిపి పాఠశాల విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలని టి.ఎస్.యు.టి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల కాలం అని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించు కోవాలని. ఉద్యోగులపై వస్తువుల పన్నులు, ఆదాయపు పన్నుల భారం అధికంగా ఉందని, పాత పెన్షన్ పునరుద్దరణ లేకుండా ఉద్యోగుల సంక్షేమం జరగదన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎన్. వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రవికుమార్, రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్. కిష్టయ్య, రాష్ట ఆడిట్ కమిటీ సభ్యులు రఘుపాల్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటప్ప, రాష్ట్ర కమిటీ సభ్యులు సృజన, జిల్లా కమిటీ సభ్యులు శంకర్, జయంతి, హన్మంత్ నాయక్ లు పాల్గొన్నారు.

## పోలీస్ తనిఖీల్లో 9,58,290/- రూపాయలు సీజ్

**గద్వాల మేజర్ న్యూస్ :** లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో 9,58,290/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్‌చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్ తెలిపారు. గట్టు మండల కేంద్రములో నిర్వహిం చిన వాహన తనిఖీలో 1,72,000/- రూపాయలు, బల్గేర చెక్ పోస్ట్ దగ్గర 65,500/- రూపాయలు, ఐజ పట్టణం లో నిర్వహించిన వాహన తనిఖీలో 90,000/- రూపాయలు, మల్దకల్ మండల కేంద్రంలో నిర్వహిం చిన వాహన తనిఖీలో 70,000/- రూపాయలు, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జింకలపల్లి స్టేజి దగ్గర చెపట్టిన వాహన తనిఖీలో 2,50,000/- రూపాయలు, గద్వాల్ పట్టణములో నిర్వహించిన వాహన తనిఖీలో 2,60,000/- రూపాయలు, ఆలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నీ ర్యాలం పాడు చెక్ పోస్ట్ దగ్గర చేపట్టిన వాహన తనిఖీలో 50,790/- రూపాయలు మొత్తం 9,58,290/- రూపాయలను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు.

# బిఆర్ఎస్ బిజెపి దొందు దొందే

- బిజెపికి ఓటు వేస్తే బురదలో వేసినట్లే - ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం

- 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతాం - పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి









**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని బిజెపికి ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు ఓటు వేసినట్లేనని పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి ఆరోపించారు నువ్వు తన్నినట్లు చెయ్... నేను ఏడ్చినట్లు చేస్తా అనే తీరుగా ఆ రెండు పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఎద్దేవా చేశారు. దేశంలో పార్లమెంట్ ఎన్నికల పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని బైరంపల్లి కంచన్పల్లి దోనూర్ సింగం దొడ్డి. పసుపుల వల్లభరావు పల్లి రాణి పేట్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ బిజెపికి ఓటు వేస్తే బురదలో వేసినట్లేనని. ఈ ఎన్నికలు మెజార్టీ కోసమేనని వంశీచందర్ రెడ్డి గెలుపు పై ఎలాంటి అనుమానాలు లేవని అన్నారు శాసనసభ ఎన్నికల కంటే మెరుగైన మెజార్టీ తీసుకురావడమే లక్ష్యమని అన్నారు సోనియా గాంధీ హయాంలో తెలంగాణ కలను సహకారం చేయడం జరిగిందని ప్రస్తుతం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసి రుణం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పినట్లుగా ఆగస్టు 15 లోపు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని వారు అన్నారు. చెప్పినట్లుగానే ఆరోగ్యారెంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు బిఆర్ఎస్ బిజెపి నాయకులు పార్లమెంట్ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి ఎంపిటిసి మొహమ్మద్ గౌస్ రాజారెడ్డి నరసింహులు నాయకులు సాయిలు మల్లికార్జున్ రెడ్డి వెంకటయ్య శ్యాంసుందర్ రెడ్డి సత్యం గుప్తా ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

- తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉంది

- ప్రదీప్ కుమార్ గౌడ్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ నాయకుడు ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. హైదరాబాద్లోని గాంధీభవన్ లో గురువారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమక్షంలో ప్రదీప్ గౌడ్ కాంగ్రెస్-పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నుంచి టికెట్ అశించానని, రాకపోవడంతో కొంత బాధపడి పార్టీకి దూరమైనట్లు తెలిపారు. టీపీసీసీ పిలుపుమేరకు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.10లక్షల ఆరోగ్య తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చలా వంశీచంద్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు.

# ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా డిప్యూటి వైద్య ఆరోగ్యశాఖ ఆధికారి డా. శ్రీనివాసులు జెండా ఊపి అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అనాపిలిష్ ఆడ దోమ కుట్టుట వలన మలేరియా జ్వరం వస్తుందని, దోమలు 4 రకాలు అని అనాపిలిస్ దోమ నుండి మలేరియా జ్వరం, క్యూలెక్స్ దోమ నుండి భోదకాలు, మెదడు వాపు వ్యాధి, అడిస్ దోమ నుండి డెంగ్యూ, చికెన్ గునియా, మన్సూనైడ్స్ దోమ నుండి బోదకాలు, దోమలు మూతలు లేని నీటి నిల్వలో మాత్రమే గ్రుడ్లు పెడతాయని ఆయన అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా , పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని, పనికి రాని పాత్రలు, పాత టైరులు, కొబ్బరి చిప్పలు, పగిలి పోయిన తొట్లు, పగిలి పోయిన బకెట్స్ ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, దోమ తెరలు వాడడం అలవాటు చేసుకోవాలన్నారు. మలేరియా వ్యాధిగ్రస్తులను గుర్తించడం, రక్త పరీక్షల ద్వారా నిర్ధారణ చేయడం, పూర్తి చికిత్స తగిన ఏర్పాటు చేయడం, యాంటి లార్వా ఆపరేషన్స్ చేయడం, ఫాగ్గింగ్ చేయడం ద్వారా మలేరియా వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో కుమారస్వామి, సీహెచ్‌వో శ్రీనివాసజీ, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ మధు, బాలస్వామి, ఎంపీహెచ్‌ఈవో చంద్రయ్య, సూపర్వైజర్ మహేష్ ,హెల్త్ అసిస్టెంట్ , ఏఎన్ఎంలు, నర్సింగ్ కళాశాల లెక్చరర్లు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆశాలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం మహోన్నతమైంది : పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ భూమయ్య

**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రపంచంలోని 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలించి రూపొందించిన మన భారత రాజ్యాంగం మహోన్నతమైందని పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ భూమయ్య అన్నారు. పూలే అంబేద్కర్ జయంతుల సందర్భంగా భారత రాజ్యాంగానికి ఎదురవుతున్న సవాల్ అంశంపై సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటి యు కార్యాలయంలో గురువారం జరిగిన జిల్లా సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం లాంటి మహోన్నత లక్ష్యసాధనకు ఉద్దేశించబడిన, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే ఎస్సీ ఎస్టీ బీసీలకు విద్యార్థులు చదువుకుని, ఉద్యోగాలు పొందగలుగుతున్నారని గుర్తు చేశారు. జిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ 1947 నుంచి 2014 వరకు రాజ్యాంగానికి జరిగిన మార్పులు సమాజ అవసరానికి ఉపయోగపడితే. 2014 నుంచి 2024 వరకు జరిగిన మార్పులు ప్రమాదకరమైనవన్నారు.బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం లోని హక్కులు మొత్తం ధ్వంసం చేస్తూ ప్రజల హక్కులను అరిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు, యువకులు ఆలోచించి ప్రజాస్వామ్య విలువలు కాపాడే వ్యక్తులను ఈ ఎన్నికల్లో బలపరచాలని అన్నారు. కెపిఎస్ రాష్ట్ర నాయకులు మాణిక్యం రాజు అధ్యక్షతన తన జరిగిన సభలోకెవిపిఎస్ జిల్లా కార్యదర్శి, టిపిఎస్కే జిల్లా కార్యదర్శి వి.కురుమూర్తి, డిబిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఏం ఆనందు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పద్మ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఖయ్యూం మాట్లాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు లక్ష్మీదేవి,వెంకట్ రాములు, బాలరాజు, ఆది విష్ణు, డిబిఎస్‌యు టీపీఎస్కే నాయకులు బాలయ్య, పాల్గొన్నారు

## ఉచిత ఎంట్రెన్స్ కోచింగ్ సద్వినియోగం చేసుకోండి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాపా అధ్యక్షతన డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ వారి ఆధ్వర్యములో బిఏ/బి.కామ్/బిఎస్సి – తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎం.ఏ ఇంగ్లీష్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ కొరకు ఇంగ్లీష్ విభాగ అధిపతి కృష్ణ మూర్తి “ఉచిత ఎంట్రెన్స్ కోచింగ్” ప్రారంభించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ వారిని అభినందించారు. ఈ అవకాశాన్ని తృతీయ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకొని రాష్ట్రంలోని ప్రముఖ విశ్వవిద్యాల యాలు అయిన సెంట్రల్ యూనివర్సిటి, ఉస్మానీయ విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ విశ్వ విద్యాలయం, పాలమూరు విశ్వవిద్యాలయంలలో సీటు సంపాదించుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోగలరని సూచించారు. అలాగే ఇంగ్లీష్ డిపార్ట్ మెంట్ విభాగ అధిపతి కృష్ణమూర్తి మాట్లాడుతూ పై విశ్వవిద్యాలయాల్లో సీటు సాధించాలంటే క్రమశిక్షణతో, క్రమపద్ధతిలో ఆంగ్ల గ్రామర్, సాహిత్య అంశాలలో ప్రావీణ్యం సాధించిన చో సులువుగా సీటును పొందవచ్చని, వారి ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీపతి నాయుడు, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున్, లలిత, రాములు, కుమారస్వామి, జి.రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల కమిషనింగ్‌ను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

### - కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్ మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి సముదాయంలోని సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని 117 సెక్టోరియల్ అధికారులకు గురువారంశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సెక్టోరియల్ అధికారులకు ఈవీఎంకు సంబంధించి కమిషనింగ్ మరియు సీలింగ్‌ల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ పాల్గొనిఅధికారులకు గల సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎమ్)లకు సంబంధించి పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తు.చ. తప్పకుండా ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. తదనంతరం ప్రిసిడింగ్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ ప్రెసిడింగ్ఆఫీసర్ లకు ఈవీఎంలపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు ఎన్నికల విధులపై ఈవీఎంల పనితీరుపై పూర్తి అవగాహన కల్పించారు. మొదటి విడత శిక్షణ కార్యక్రమం పూర్తి అయిందని అధికారులు తెలిపారు.

## ఇంట్లో ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన వంగూరు కురుమూర్తి (35) గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన కురుమూర్తి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడని అయితే గత కొంతకాలంగా ఎలాంటి పని చేయకుండా తాగుడుకు బానిసై భార్యతో గొడవపడి ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు ఇతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు భార్య రేవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# దేశంలో 400 సీట్లను భాజపా గెలుస్తుంది

### - రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ - గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** దేశంలో మోడీ గాలి వీస్తుందని ఈసారి 400 సీట్లు గెలిచి మళ్ళీ మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అన్నారు గురువారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి బిజెపి అభ్యర్థిగా భరత్ ప్రసాద్ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి చౌరస్తాలోమాట్లాడుతూ దేశంలో అవినీతి ,అక్రమాలు ,అరికట్టడంలో ధరల నియంత్రణలో, దేశం అభివృద్ధిలో, ప్రదాని మోడి ప్రధాన భూమిక పోషించాడని నేడు భారతదేశంలో అగ్రగామిగా నిలపడని అన్నారు ప్రపంచంలోనే భారతదేశానికి ఒక గుర్తింపు తెచ్చాడని ప్రపంచ దేశాలన్నీ కూడా భారతదేశం పైనే దృష్టి సారించేలా దేశాన్ని ముందుకు నడిపిన గొప్ప నాయకుడు మోది అని అన్నారు దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో మోడీకి మించిననాయకుడు లేడు అన్నారు. ఆత్మ నిర్భర భారత్ నిర్మాణంలో బిజెపి ప్రభుత్వం మోడీ పాత్ర కీలకమన్నారు కోట్లాదిమందికి ఉచితరేషన్తో పాటు భరోసా కల్పించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ నీతికి నిజాయితీకి మారుపేరైన మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న పోతుగంటి రాములుకు ఎమ్మెల్యేగా ఎంపీగా ఈ ప్రాంతంలో మంచి పేరు సంపాదించాడని ఆయన కుమారుడు పోతుగంటి భరత్‌ప్రసాద్ కు నాగర్ కర్నూల్ ఎంపీ స్థానాన్ని భారతీయ జనతా పార్టీ కేటాయించడం జరిగిందని ఆయనను ఎంపీగా గెలిపించి ప్రధాని మోదికి బహుమతిగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు మోడీ సారధ్యంలోనే అవినీతి నిర్మూలన, కుటుంబ పాలన నిర్మూలన ,వంటివి ట్రీ పుల్ తలాక్ రద్దయ్యవని ,500 స”రాలు పెండింగ్‌లో వున్న రామ మందిరం నిర్మించిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కిందని 370 ఆర్టీకల్ రద్దు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రావు, నియోజకవర్గ ఇన్చార్జి దిలీప్ చారి, డిసిసిబి డైరెక్టర్ జక్క రఘునాథరెడ్డి ,బిజెపి నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపించుకుందాం

### - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మాగనూరు మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డిని గెలిపించుకుని మహబూబ్‌నగర్ అభివృద్ధి పరచుకుందాం. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం హరిగావ్ ఏక్‌గట కార్యక్రమంలో భాగంగా మాగనూరు మండలంలో ని బైరంపల్లి, నేరడగం, నేరడిగం దొడ్డి, కొత్తపల్లి, ఉజ్జల్లి, వర్కూర్, తాలంకేరి, గ్రామాలతోపాటు వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గ్రామాల్లోని ముఖ్య నాయకులు ప్రతి కార్యకర్త సైనికులాగా పనిచేసే ప్రతి బూతులోని బూతి కమిటీ సభ్యులు ప్రతి ఓటర్ను కలిసి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆర్ గ్యారంటీల పై ప్రజలకు వివరిస్తూ కేంద్రం బిజెపి ప్రభుత్వం ఆ గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లలేదని వారన్నారు. ఎంపీగా చల్ల వంశీచందర్ రెడ్డి నిధుల ద్వారా ఎమ్మెల్యే నిధుల ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో తీసుకురావచ్చని వారన్నారు కావున ఈ కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జ్ గోపాల్ రెడ్డి ,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరామిరెడ్డి, నరసింహారెడ్డి వాకిటి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ వాకిటి రాజు, కొత్తపల్లిశంకర్, ఆనంద్, అంపన్న, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం గండి చెక్ పోస్ట్ దగ్గర 52,500 సీజ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గండి చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎలాంటి ఆధారాలు లేక కుండ 52,500 తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వనపర్తి పట్టణానికి చెందిన ఎస్ రాములు ఏ లాంటి ఆధారాలు లేకుండా 52,500 తీసుకొని వెళ్లుచుండగా పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు ఈ తనిఖీలు పోలీసులు ఎస్ఎస్ టీం ఉన్నారు కాగా ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల నియమాలను దృష్టిలో పెట్టుకొని ఎవరు కూడా 50 వేల రూపాయలకు మించి తీసుకుపోదని ఒకవేళ తీసుకపోవాలనుకుంటే ఆధారాలతో తీసుకువెళ్లాలని ఇది అందరూ గమనించాలని ఆయన వివరించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456